


తాగునీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన


ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని పట్టిసీమ ఎస్‌సి కాలనీలో లక్ష లీటర్ల తాగునీటి ట్యాంకు నిర్మాణానికి ఏపి ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు మంగిన కొండ, జనసేన మండలాధ్యక్షులు గునపర్తి చిన్ని, సర్పంచి సబ్బారావు శ్రీరామమూర్తి, కూటమి నాయకులు కాకి అయ్యప్ప, నల్ల రాంబాబు, పాదం ప్రసాద్, దోశల నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న బొరగం శ్రీనివాసులు

రాష్ట్రంలో తొలిసారి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్యేక గ్రీవెన్స్



సమస్యను పరిష్కరించి బాధితులకు పత్రాలు అందిస్తున్న మంత్రి, అధికారులు

- ఊహించని రీతిలో కలెక్టరేట్‌కు చేరిన భూముల బాధితులు
- జనాన్ని అదుపుచేసేందుకు పోలీసుల అవస్థలు
- మండలాల వారీగా కౌంటర్లు, అధికారులు
- తీసుకున్న అర్జీదారుల్లో అసంతృప్తి
- మొత్తం 809 దరఖాస్తులు వచ్చాయన్న ఇన్‌ఛార్జి మంత్రి
- 1199 మందికి సంబంధించి 142 ఎకరాల సమస్యలు వెంటనే పరిష్కారం
- మరో 78 మందికి చెందిన 32.80 ఎకరాల సమస్యకు 15 రోజులు గడువు
- గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులన్నీ 30 రోజుల్లో పరిష్కరిస్తామని ప్రకటన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రాష్ట్రంలో తొలిసారిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ 22 (ఎ) భూముల సమస్యలపై చేపట్టిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు జిల్లాలోని భూ బాధితులంతా పోటెత్తారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఊహించని రీతిలో 22(ఎ) భూ బాధితులు కలెక్టరేట్ ప్రాంగణంలోని గోదావరి సమావేశ మందిరానికి చేరుకున్నారు. భారీగా జనం రావడంతో అదుపు చేయడం పోలీసులకు అత్యంత కష్టతరంగా మారింది. జనాన్ని అదుపుచేయడంలో భాగంగా లోపలికి వెళ్లేదారులు మూసివేయడంతో ద్వారాల వద్ద జనం కిక్కిరిసిపోయిన పరిస్థితి నెలకొంది. వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ముందుగా దరఖాస్తు పూర్తి చేసేలా సమావేశపు హాల్ వెలుపల మండలాల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు అత్యంత ఉపయోగకరంగా ఉన్నాయి. అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్‌ఐలు, సర్వేయర్లు, విఆర్‌ఎలు ప్రత్యేక గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. తొలుత ఒక్కొక్కరిగా పిలిచి దరఖాస్తులు స్వీకరించాలని తలచినప్పటికీ ఒక సర్వే నెంబర్‌లో పదుల సంఖ్యలో బాధితులు ఉండడంతో మండలాల వారీగా దరఖాస్తు దారులను పిలిచి సమస్యలపై మాట్లాడారు. దీంతో దరఖాస్తులు స్వీకరణ వేగంగా జరిగే పరిస్థితి లేకపోవడంతో అధికారులకు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. దీంతో నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న బయటికి వచ్చి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మీ సమస్యలు పరిష్కారమవుతాయంటూ అధికారులు చెప్పినప్పటికీ దరఖాస్తుదారులు మాత్రం తీవ్ర అసంతృప్తితో వెనుదిరిగారు. పిజిఆర్‌ఎస్‌లోనూ అధికారులకు ఫిర్యాదులు ఇస్తున్నా పరిష్కారం కావడం లేదని ఇన్‌ఛార్జి మంత్రికి ఇచ్చి తమగోడు చెప్పుకుందామని వచ్చామంటూ అంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన పరిస్థితి. సమస్య పరిష్కారానికి చాలాకాలం నుంచి తిరుగుతున్నామని వాపోయారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అక్కడే భోజనం సైతం ఏర్పాటు చేయడంపై అంతటా హర్షం వ్యక్తమైంది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన గ్రీవెన్స్ సాయంత్రం ఆరు గంటల వరకూ కొనసాగింది. పలు దరఖాస్తులకు సంబంధించి వెంటనే పరిష్కరించడమే కాకుండా సంబంధిత బాధితులకు పరిష్కరించిన పత్రాలు సైతం అందించారు. దీంతో బాధితుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. ఏళ్ల తరబడి తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పుడు సమస్య పరిష్కారం కావడం అత్యంత ఆనందంగా ఉందంటూ బాధితులు తెలిపారు.



పోటెత్తిన 22(ఎ) బాధితులు

వెంటనే 1280 మందికి 22(ఎ) నుంచి ఉపశమనం

22(ఎ)పై మంగళవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో మొత్తం 809 అర్జీలు వచ్చినట్లు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సాయంత్రానికి 1199 మందికి చెందిన 142 ఎకరాల భూములను 22(ఎ) నుంచి తొలగించామన్నారు. మరో 32.80 ఎకరాలకు సంబంధించి 15 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఇందులో ఎనిమిది దరఖాస్తులు వారం రోజులు పడుతుందని, మరో దేవాదాయ సమస్య ఉన్న మరో దరఖాస్తుకు నెలరోజుల వ్యవధి పడుతుందని తెలిపారు. ఒకే రోజు మొత్తం 1,280 మందికి 22(ఎ) నుంచి ఉపశమనం కలిగించే విధంగా చేశామన్నారు. 27 మండలాల తహశీల్దార్లు, సిబ్బంది బాగా పనిచేశారని కితాబు ఇచ్చారు. ప్రజలు ఎన్నికల్లో గెలిపించి మాకు బాధ్యత అప్పగించారని, ఆ బాధ్యతను నిర్వర్తిస్తూ నమ్మకం, భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతో సామాన్య ప్రజానీకం ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. 22(ఎ)లో భూములు ఉండడంతో ఎంతోమంది పిల్లల వివాహాలు, చదువులకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడిందన్నారు. సిఎం, డిప్యూటీ సిఎం ఆదేశాలతో 22(ఎ)పై ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టర్, జెసి, డిఆర్‌ఒ, సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు, తహశీల్దార్లు అంతా చాలా రోజులుగా దీనిపై పనిచేస్తున్నారన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులన్నింటినీ నెల రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ఇతర జిల్లాలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నిరంతరంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అధికారిక రికార్డుల ప్రకారం 450 ఎకరాల వరకూ ఈ విధంగా ఉండొచ్చని, సమావేశాల్లో వచ్చిన అర్జీల బట్టి ఇంకా తెలుస్తుందన్నారు. బాగా పనిచేసిన రెవెన్యూ అధికారులకు జనవరి 26న రిపబ్లిక్‌డే సందర్భంగా ప్రత్యేక పత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎలు చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, ఎంఎల్‌సి గోపీమూర్తి, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జెసి అభిషేక్ గౌడ్, డిఆర్‌ఒ విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ అంబరీష్, రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తమ భూమి 22(ఎ)లో పెట్టడంతో పిల్లలకు వివాహం చేయలేకపోతున్నాను



హిమల నాగేశ్వరరావు, కొమడవోలు

మాది తూర్పు లాకుల వద్ద కొమడవోలు. మాకు 2.43 ఎకరాల భూమి ఉంది. రికార్డుల్లో దేవాదాయ భూమిగా నమోదు చేయడంతో క్రయ, విక్రయాలు లేకుండా పోయాయి. దీంతో పిల్లల వివాహాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోజు సమస్య పరిష్కారం అవుతుందన్న ఆశతో వచ్చాను.

34 ఇళ్లకు సంబంధించి 22(ఎ)లో పెట్టారు



చింతలపూడి విజయలక్ష్మి, రామకృష్ణాపురం, ఏలూరు

రామకృష్ణాపురం రెండో రోడ్డు నుంచి ఐదో రోడ్డు వరకూ 34 ఇళ్లకు సంబంధించి స్థలాలను 22(ఎ)లో పెట్టారు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోజు గ్రీవెన్స్‌లో తమ సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నాం. ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.



ధర్నాను ఉద్దేశించి మట్లాడుతున్న గోపీమూర్తి

సొసైటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి
- కలెక్టరేట్ వద్ద సహకార ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జెఎసి) పిలుపులో భాగంగా మంగళవారం సహకార సంఘాల ఉద్యోగులు ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు. సొసైటీ ఉద్యోగులకు జిఒ 36 అమలు చేయాలని, వేతన సవరణ వెంటనే చేయాలని, గ్రాడ్యూటీ చెల్లించాలని, ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, సొసైటీల ప్రయివేటీకరణ ఆలోచన విరమించుకోవాలని, సిబ్బందిని కుదించే ఆలోచన మానుకోవాలని పెదఎత్తున నినదించారు. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ సహకార రంగంలో రైతులకు, ప్రజలకు సేవలందిస్తున్న సహకార సంఘం ఉద్యోగుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు తక్షణం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలను శాసనమండలిలో లేవనెత్తుతానని అన్నారు. జిల్లా జెఎసి నాయకులు కెవివి.సత్యనారాయణ, నీలం నాగేశ్వరరావు మాట్లాడుతూ 2019లో జారీ చేసిన జిఒ 36ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసిసిబి, ఆప్కాబ్ తమ వంతు నిధులు సమకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎసిఎస్‌లకు డివిడెంట్లు ఇవ్వకుండా, సిబ్బంది వేతనాల ఖర్చుల్లో తమ వాటాలు భరించకుండా డిసిసిబి, ఆప్కాబ్‌లు కాలక్షేపం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2019 తర్వాత చేరిన వారిని క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన సవరణలను టిడిపి అధికారంలోకి వచ్చినా వాటిని రద్దు చేయకుండా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ఎఐటియుసి నాయకులు శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ సహకార సంఘాల వ్యవస్థను ప్రయివేటుపరం చేసేందుకు మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రయత్నిస్తోందని, ఆ విధానాలనే రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు కూడా అమలు చేస్తూ సహకార సంఘాలకు ఎసరుపెట్టే ఆలోచన చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ విరమణ వయసు అన్ని ప్రభుత్వ విభాగాల్లో 62 సంవత్సరాలకు పెంచినా, సొసైటీ ఉద్యోగులకు మాత్రం పెంచడం లేదని విమర్శించారు. సంఘాల్లో సిబ్బందిని కుదించే ఆలోచనలను ప్రభుత్వాలు మానుకోవాలని హితవు పలికారు. సహకార సంఘాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా సహకార శాఖ అధికారి అరిమిల్లి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుబ్బారావు, వీరయ్య, రాధాకృష్ణ, సర్వేశ్వరరావు, వలీ, అమర్నాథ్ తదితరులు నాయకత్వం వహించారు.

టిడిపి జిల్లా అధ్యక్షునిగా బడేటి చంటి..?

కాపు సామాజిక కోటాలో అవకాశం - అధికారిక ప్రకటన రెండు, మూడు రోజుల్లో

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి




టిడిపి జిల్లా అధ్యక్షునిగా ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణ (చంటి)ను నియమించినట్లు తెలిసింది. టిడిపి నాయకత్వం అధికారికంగా రెండు, మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. మంగళవారం చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం జరిగినట్లు సమాచారం. గడిచిన ఐదేళ్లుగా జిల్లా అధ్యక్షునిగా ఉంగుటూరు మాజీ ఎంఎల్‌ఎ గన్ని వీరాంజనేయులు ఉన్నారు. ఈసారి గన్నితోపాటు, చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి జిల్లా అధ్యక్ష పదవికి పోటీపడినట్లు ప్రచారం సాగింది. ఈసారి బడేటి చంటిని అధ్యక్ష పదవి వరించింది. ప్రస్తుతం బడేటి చంటి ఏలూరు ఎంఎల్‌ఎగా ఉన్నారు. ఆయన సోదరుడు బడేటి బుజ్జి 2014-19 మధ్య ఏలూరు ఎంఎల్‌ఎగా పనిచేశారు. గత దశాబ్ధకాలానికి పైగా బడేటి కుటుంబం టిడిపితోనే ఉంది. అదేక్రమంలో సామాజిక తరగతుల వారీగా పదవుల కేటాయింపుల్లో భాగంగా బడేటి చంటికి కలిసొచ్చినట్లు తెలుస్తోంది. అధికారికంగా బడేటి చంటి పేరు ప్రకటించనప్పటికీ మీడియాలో చంటిని జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు రావడంతో టిడిపి నాయకులంతా ఆయనకు అభినందనలు తెలిపారు. దాదాపు రెండేళ్ల వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. జిల్లా కమిటీ పేర్లను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది.

పోలవరం జిల్లాలో 'పోలవరం'ను కలపాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రంపచోడవరం పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ ఈ నెల 22వ తేదీన జరిగే మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని జిల్లా సాధన కమిటీ మంగళవారం బంద్ కరపత్రాలు విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి, కారం భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రంపచోడవరం పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని చేర్చి జిల్లా చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల ముందు చంద్రబాబు ప్రచారంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలన్నా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం పోలవరం నియోజకవర్గాన్ని జిల్లాలో కలిపే విధంగా పునరాలోచన చేయాలని కోరారు. ముంపు మండలాల్లోని అన్ని గ్రామాలు ఒక జిల్లాలో ఉండేలా కచ్చితంగా పోలవరం నియోజకవర్గాన్ని కూడా చేర్చి పోలవరం జిల్లాలో చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కారం ముత్యాలరావు, అమూల్య, సతీష్ పాల్గొన్నారు.



బంద్ కరపత్రాలు విడుదల చేస్తున్న నేతలు

సిఐటియు జాతీయ మహాసభ జయప్రదానికి పిలుపు



నిడమర్రులో...

ప్రజాశక్తి - నిడమర్రు

విశాఖలో ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి నాలుగో తేదీ వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు పిలుపునిచ్చారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిడమర్రు, అడవికొలను, భువనపల్లి గ్రామాల్లో మంగళవారం సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కులు, చట్టాల రక్షణకు జనవరి నాలుగో తేదీన జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోన శ్రీనివాసరావు, కానూరు రాజు, శంకు నాగశ్రీను, వెలగలేటి మోహన కనకారావు, శ్రీనివాసు, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ :విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి నాలుగో తేదీ వరకు జరిగే సిఐటియు 18 అఖిలభారత మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పల్లెర్లమూడి గ్రామంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ నూజివీడు ప్రాంతం నుంచి వేలాదిగా తరలి వెళ్లి మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బోసు సామేలు, ప్రసాద్, సాంబయ్య, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



నూజివీడులో...

18న ఆక్వా రైతుల జిల్లా స్థాయి సదస్సు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 18న కలిదిండిలోని కళ్యాణి ఫంక్షన్ హాల్ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు ట్రంప్ సుంకాలు - సంక్షోభంలో ఆక్వా రంగం - పరిష్కార మార్గాలు అంశంపై ఆక్వా రైతుల జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.మహంకాళీరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల వల్ల ఆక్వా రంగానికి తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే ఆక్వారంగం సంక్షోభంలో ఉందని, ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఆక్వా రైతులతో పాటు ఆక్వా ఉత్పత్తుల కొనుగోలుదారులు, ఎగుమతిదారులు, లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. అమెరికా మన దేశ ఆక్వా ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు విధించిందని, ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి ఆక్వా రంగాన్ని కాపాడుకోవాలని, అందుకు ఈ సదస్సులో చర్చించి తీర్మానాలు చేయబోతున్నామని తెలిపారు. ఆక్వా రంగాన్ని, ఆక్వా రైతులను కాపాడుకునేందుకు చేస్తున్న కృషిలో భాగంగానే ఆక్వా రైతుల జిల్లా సదస్సు జరుగుతుందని, ఆక్వా రైతు సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని, ఈ సదస్సులో పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



వినతి అందిస్తున్న గిరిజన సంఘం నేతలు

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు గిరిజన సంఘం వినతి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

గిరిజనుల సాగులో ఉన్న భూములను ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో తీసుకోవడం అన్యాయమని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా గిరిజన సాగులో ఉన్న భూములను కొంతమంది రైతులు వారి వద్ద ఉన్న పట్టాలతో దళారులను ఆశ్రయించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో పెడుతున్నారన్నారు. అటువంటి భూములను తీసుకోవడం అన్యాయమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద భూములు తీసుకోవాలంటే పీసా కమిటీ ఆమోదం ఉండాలన్నారు. ఆ భూములపై పూర్తి స్థాయి విచారణ చేయాలని ఎస్‌డిసి చంద్ర శేఖర్‌ను కోరారు. నాయకులు సిరిబత్తుల సీతారామయ్య, కారం బోడమ్మ, కోర్స జయ, కోర్స దుర్గమ్మ, అంజలి పాల్గొన్నారు.

ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - టి.నరసాపురం

టి.నరసాపురం పంచాయతీలోని ఎర్రకాలువ వెలుపల గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ప్రత్యేక పంచాయతీ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి.సాయిబాబాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో టి.నరసాపురం పంచాయతీలో ఉన్న ఎర్రకాలువ వెలుపల గ్రామలైన రుద్రకోటరాజుగూడెం, పుట్రేపు, ప్రకాష్ నగర్, రాజులగూడెం, కాపుగూడెం, కృష్ణాపురం గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. సుమారు 2500 మంది జనాభా కలిగి ఉన్న ఈ గ్రామాలు ఏళ్ల నాటి నుంచి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగు నీటి వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పంచాయతీ పోరాట కమిటీ సభ్యులు అర్జాసాగర్, పోతునూరి వినోద్, రాచప్రోలు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



వినతి అందిస్తున్న సభ్యులు

ఉపాధి హామీ పనులపై బహిరంగ విచారణ

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఇటీవల కాకర్లమూడిలో ఉపాధి హామీ చట్టం పనుల్లో తేడాలు ఉన్నాయని సోషల్ ఆడిట్‌లో అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో ఉంగుటూరు ఎంపిడిఒ జిఆర్.మనోజ్ మంగళవారం బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ చట్టం కూలీలు, మేట్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు. విచారణలో కాకర్లమూడి పంచాయతీ పరిధిలోని అయ్యప్పకోడు అనే పంట కాలువలో 800 మీటర్ల అంచనాలకుగాను 638 మీటర్లు పని చేసినట్లు దానికి సంబంధించిన వేతనాలు తమ తమ అకౌంట్లు పడినట్లు ఉపాధి హామీ కూలీలు రాతపూర్వకంగా తెలిపారు. అయితే అప్పటి సోషల్ ఆడిట్ డిఆర్‌పి అవగాహన లోపంతో 330 మీటర్ల రికార్డ్ చేశారని, దాని గురించి అప్పటి గ్రామసభలోనే అభ్యంతరం తెలియజేసినట్లు, కాని ఆ డిఆర్‌పి 330 మీటర్ల సోషల్ ఆడిట్ వారికి సమర్పించినట్లు, దీంతో ఆ పనుల మీద అభ్యంతరాలు వ్యక్తం వ్యక్తం చేసినట్లు ఉపాధి హామీ కూలీలు ఎంపిడిఒకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ ప్రసన్న, స్థానిక సర్పంచి నౌడు వెంకట్రావు, ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జెస్సి

ప్రజాశక్తి - ముసునూరు

జాతీయ బాస్కెట్ బాల్ పోటీల్లో ఆడేందుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జి.జెస్సి రమణక్కపేట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని పాఠశాల బృందం అభినందించింది. గత నెల 24, 25, 26 తేదీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ అండర్-14 విభాగంలో అంతర్ జిల్లాల పోటీల్లో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జి.జెస్సి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడానికి కృషి చేసింది. ఈ నెల 18 నుంచి మధ్యప్రదేశ్ షాడోల్ జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఈ విద్యార్థిని గతంలో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి, చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తృతీయ స్థానం, నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం, రామచంద్రాపురంలో జరిగిన రాష్ట్ర పోటీల్లో తృతీయ స్థానం సాధించి అందరి మన్ననలను పొందింది. జెస్సిని మండల అధికారులు, నాయకులు, ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

90 శాతం నారుమళ్లు పూర్తి

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలో రబీ సీజన్‌కు 90 శాతం నారుమళ్లు వేసే కార్యక్రమం పూర్తయిందని వ్యవసాయాధికారి ఉషారాణి తెలిపారు. సాగు విస్తీర్ణం ఆధారంగా మండలంలో 650 ఎకరాల విస్తీర్ణంలో నారుమళ్లు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు 540 ఎకరాల విస్తీర్ణంలో నారుమళ్లు వేసే కార్యక్రమం పూర్తయిందన్నారు. అధిక శాతం రైతులు ఎంటియు 1121, 1426, 1293, 1282 రకాలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ తర్వాత నాట్లు వేసే కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయాధికారి తెలిపారు. గతం సీజన్‌లకు సంబంధించి ధాన్యం కొనుగోలు కార్యక్రమం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్నారు. 3110 మంది రైతుల నుంచి 27,567 టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, రైతులకు రూ.65.82 కోట్ల చెల్లింపులు జరిగాయని తెలిపారు. రైతుల అవసరాల మేరకు ఎరువులను సిద్ధం చేసి అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

పోలీస్ శాఖ పనితీరు మరింత ఇనుమడించేలా కృషి

'ప్రాజెక్టు రీస్టోర్'లో భాగంగా చోరీ సొత్తు బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేత
ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రజలు పోగొట్టుకున్న సొమ్మును తిరిగి వారికి అప్పగించి పోలీస్ శాఖ పనితీరును మరింత ఇనుమడింపచేసేందుకు ప్రాజెక్టు రీస్టోర్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్ ప్రాంతాల్లో ఇప్పటివరకు పలు దొంగతనాల్లో బాధితులు బంగారం, నగదు, సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. నమోదైన కేసుల్లో జిల్లా పోలీసులు కొన్ని కేసులకు సంబంధించి బంగారం, నగదు, సెల్‌ఫోన్లు ఇప్పటికే రికవరీ చేశారు. సాధారణంగా పోగొట్టుకున్న సొమ్ము రికవరీ అయిన తర్వాత పోగొట్టుకున్న బాధితులు స్వయంగా కోర్టుల్లో పోలీసులు రికవరీ చేసిన సొమ్మును తిరిగి పొందాల్సి ఉంటుంది. అందుకు భిన్నంగా ఏలూరు జిల్లా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేశారు. ఈ డ్రైవ్ కు ప్రాజెక్ట్ రీస్టోర్ అనే పేరును పెట్టారు. ఈ ప్రాజెక్ట్ రీస్టోర్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఎస్‌పి ఆదేశాలతో చేపట్టారు. ఈ ఆదేశాలతో భాగంగా అన్ని సబ్ డివిజన్ల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో బాధితుల ఇళ్లకు స్వయంగా సంబంధిత పోలీసు అధికారులు వెళ్లి వారు పోగొట్టుకున్న నగదు, సెల్‌ఫోన్లు, బంగారం, వెండి ఆభరణాలను తిరిగి వారికి అప్పగించారు. ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో 729 మంది బాధితులకు వారు పోగొట్టుకున్న వస్తువులను సొమ్మును తిరిగి వారికి అప్పగించామని తెలిపారు. మొత్తంగా రూ.2,63,60,000 నిర్ధారించామని తెలిపారు.

భీమడోలు : భీమడోలు సిఐ యుజె.విల్సన్ పర్యవేక్షణలో ఎస్ఐ మదీనా భాషా ఆధ్వర్యంలో భీమడోలు పోలీసులు మంగళవారం చేపట్టిన వినూత్న కార్యక్రమం పలువురి మన్ననలను పొందింది. చోరీ జరిగిన సొత్తును రికవరీ చేసి బాధితుల ఇంటి వద్దే బాధ్యులైన అధికారుల సమక్షంలో బాధితులకు భీమడోలు సిఐ, ఎస్ఐలు అందించారు. దీనిలో భాగంగా చోరీకి గురైన 28 మొబైల్ ఫోన్లు, రెండు వేర్వేరు చోట్ల జరిగిన దొంగతనాల్లో రికవరీ


ఏలూరులో...

చేసిన 17 కాసుల బంగారం, వెండి సామగ్రిని వీరు ఇరువురు బాధితులకు అందించారు. చోరీ జరిగిన సొమ్మును రికవరీ చేసి బాధితులకు వారి ఇంటి వద్దనే అందించిన భీమడోలు పోలీసులకు బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ద్వారకాతిరుమల : ఏలూరు జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. చోరీ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును పోలీసు అధికారులు స్వయంగా బాధితుల ఇళ్ల వద్దకు తీసుకెళ్లి అందించారు. భీమడోలు సిఐ యుజె.విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ సుధీర్ గత నెలలో ద్వారకాతిరుమలలో జరిగిన రెండు ఇంటి


జంగారెడ్డిగూడెంలో...


దొంగతనం కేసుల్లో రికవరీ ప్రాపర్టీ పోలుబోయిన లక్ష్మయ్య అనే వ్యక్తికి ఏడు కాసుల బంగారు ఆభరణాలు, కనిగొల్ల కాశి అనే వ్యక్తికి రూ.రెండు లక్షల రికవరీ సొత్తు వారి ఇంటి దగ్గరికి వెళ్లి అందించారు. ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో రికవరీ చేసిన 28 మొబైల్ ఫోన్స్ కూడా బాధితులకు అందించారు.

జంగారెడ్డిగూడెం : మండల పరిధిలోని పేరంపేట గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలు పంటపొలంలో పనిచేస్తున్న సమయంలో ఆమె మెడలో ఉన్న బంగారు తాడును గుర్తుతెలియని దొంగలు తెంపుకుని పరారయ్యారు. ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు, చాకచక్యమైన దర్యాప్తుతో అదే దొంగల వద్ద నుంచి బంగారాన్ని రికవరీ చేయడంలో విజయం సాధించారు. రికవరీ చేసిన బంగారాన్ని జంగారెడ్డిగూడెం ఐపిఎస్ సుస్మిత ఆధ్వర్యంలో సిఐ, ఎస్ఐ పోలీస్ సిబ్బంది స్వయంగా బాధితురాలి ఇంటి వద్దకు వెళ్లి అందించారు. జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలో జరిగిన మరో రెండు దొంగతనం కేసుల్లో రికవరీ చేసిన బంగారాన్ని కూడా పోలీసులు స్వయంగా బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి అందించారు.

టి.నరసాపురం : మండలంలోని మధ్యాహ్నపువారిగూడెం, బొర్రంపాలెం గ్రామాల్లో జరిగిన చోరీ సొత్తు రికవరీ చేసిన పోలీసులు మంగళవారం బాధిత కుటుంబాలకు అందించినట్లు ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. మండలంలోని మధ్యహ్నపువారిగూడెం గ్రామానికి చెందిన సోమరాజుకు చెందిన బంగారు, వెండి ఆభరణాలు, బొర్రంపాలెం గ్రామానికి చెందిన బాలసుబ్రహ్మణ్యానికి చెందిన టివిని దొంగలు అపహరించారు. జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడేనికి చెందిన ముగ్గురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి వారి వద్ద నుంచి 2.5 గ్రాముల బంగారు, 400 గ్రాముల వెండి, ఎల్ఇడి టివి రికవరీ చేసి బాధితులకు నేరుగా అప్పగించారు.

పోలవరం : ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించడమే పోలీసుల లక్ష్యమని ఎస్ఐ పవన్‌కుమార్ అన్నారు. పోలవరం సిఐ బాలసురేష్‌బాబు, ఎస్ఐ పవన్‌కుమార్ కొంత కాలంగా మండలంలో జరిగిన పలు చోరీ కేసుల్లో రికవరీ చేసిన సొమ్ము, బంగారం, సెల్‌ఫోన్లు బాధితుల ఇళ్లకు వెళ్ళి స్వయంగా అందించారు. పలు కేసుల్లో రికవరీ చేసిన 19 సెల్‌ఫోన్లు, మరో కేసులో రూ.52 వేల నగదు, బంగారం చోరీ కేసులో 19.256 గ్రాముల బంగారం, మరో కేసులో రూ.12 వేల నగదు బాధితులకు అందించారు.

కలిదిండి : బాధితులు పోగొట్టుకున్న రూ.3.20 లక్షల విలువైన 31 సెల్‌ఫోన్లను వారి ఇళ్లకు వెళ్లి అందించినట్లు ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని బాధితులు వరుసగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్లపై ఒక టీమ్ ఏర్పాటు చేసి వాటిని రికవరీ చేసినట్లు తెలిపారు. రికవరీలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ వై.గంగరాజును ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ ప్రత్యేకంగా అభినందించినట్లు ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు తెలిపారు.


వినతి అందిస్తున్న నేతలు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బొప్పాయిగూడెం రాజనగర్ కాలనీలోని 11 కెవి విద్యుత్ తీగల వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని బుట్టాయగూడెం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ వినతిపత్రం అందించారు. కుల ధ్రువీకరణ పత్రం కోసం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేసిన బాలుడికి ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని, వీరభద్రపురం గ్రామానికి చెందిన దళిత శ్మశాన వాటికకు సంబంధించిన దారిని ఆక్రమించిన ఘటనపై స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - ముసునూరు

మొక్కజొన్న పంటలో ప్రతి రైతు తమ పంట భూమిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి ఎ.చాముండేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని కొర్లకుంట శివారు సింహాద్రిపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు, కాండం తొలిచే పురుగు, ఇలా పలు నివారణ చర్యల్లో భాగంగా ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచనలు, సలహాలు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ కన్వీనర్ పొట్లూరి మహేంద్ర వర్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తొలగిన ఎన్ఎస్‌పి కాలువ గండ్ల సమస్య

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని సూరేపల్లి గ్రామ సరిహద్దుగా ప్రవహిస్తూ ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువకు పలు చోట్ల గండ్లు పడి, పక్కనే ఉన్న పొలాలు, తోటలను ముంచెత్తి, నీరు వృథాగా ప్రవహించడంతో పంటలు దెబ్బతిన్నాయి. దీంతో రహదారులు గుంతలమయం అయ్యాయి. పొలాలు, తోటలు నీట మునుగుతున్నాయి. రైతుల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రైతులు పడుతున్న తీవ్ర ఇక్కట్లను గుర్తించిన పోలవరం మేజర్ కాలువ డిసి ఛైర్మన్ రావిపాటి బాలకృష్ణ చౌదరి తీసుకుని ఇరిగేషన్ అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు. వెంటనే అధికారులు గత నాలుగు రోజులుగా గండ్లు పూడ్చివేత పనులు చేపట్టారు. దీంతో గండ్లు పూడడంతో పాటు, రైతుల పొలాల ముంపు, నీటి వృథా సమస్యలు తొలగిపోయేలా చర్యలు చేపట్టారు.

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముత్తారెడ్డి

పలువురి అభినందన



ప్రజాశక్తి - చింతలపూడి

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డిని టిడిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

దాతల సాయాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - మండవల్లి

దాతలు అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని అంగన్వాడీలో మౌలిక వసతులు కల్పించుకోవాలని ఎంపిడిఒ రమణబాబు తెలిపారు. మండవల్లిలోని బిరో అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలను వితరణగా అందించిన దాత పాస్టర్ తిమోతి కుటుంబసభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ అభివృద్ధికి దాతలు సహాయం ఎంతో అవసరమన్నారు. అంతేకాకుండా అంగన్వాడీలో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్య పూర్తి స్థాయిలో అందుతున్నాయని, అంతేకాకుండా అంగన్వాడీలో చిన్నారులకు చిన్నతనం నుంచి మంచి అలవాట్లు నడవడిక నేర్పుతుంటారన్నారు. అనంతరం ఆయన పాఠశాల వాతావరణం, ప్రీస్కూల్ విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా కరుణ, తదితరులు పాల్గొన్నారు.

బడేటి చంటికి అభినందన

ప్రజాశక్తి - ముదినేపల్లి

టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బడేటి చంటిని మంగళవారం ముదినేపల్లి మండల నాయకులు పలువురు కలిసి అభినందనలు తెలిపారు. టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, నియోజకవర్గ కో-కన్వీనర్ కొడాలి వినోద్, జగన్మోహనరావు, పలువురు టిడిపి నాయకులు బడేటి చంటిని కలిసి అభినందనలు తెలిపారు.

పోలియో చుక్కలపై అవగాహన

ప్రజాశక్తి - మండవల్లి

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని ఎంపిడిఒ రమణబాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పోలియో చుక్కల అవగాహన కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. పోలియో రహిత దేశాన్ని స్థాపించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కోర్టు ఎపిపిగా రవి

ప్రజాశక్తి - ముదినేపల్లి

గుడివాడ పట్టణ ప్రముఖ న్యాయవాది కంభంపాటి రవిని గుడివాడ 11వ జిల్లా అదనపు కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ జిఒను జారీ చేయడం పట్ల మండల నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. గతంలో 11వ జిల్లా అదనపు కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా 2015 నుంచి 2021 వరకు రవి పనిచేశారు. ఈ సందర్భంగా గుడివాడ టైమ్స్ ఎడిటర్ బాపట్ల సుధీర్, కాకర్లపు సుర్ల చంద్ర ధామస్, బిజెపి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మువ్వ ఫణీంద్ర, పండు విజయసాగర్, నాగదాసు విజయ్, ప్రకాష్, భాను, సుమంత్, బాబీ, గణేష్, లక్ష్మణ్ తదితరులు, ఎపిపి కంభంపాటి రవిని అభినందించారు.

నేరాలు – ఘోరాలు

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు అరెస్టు

6.5 కాసుల బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - ముదినేపల్లి

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఏలూరు డిఎస్‌పి డి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ముదినేపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులను విలేకర్ల ముందు హాజరు పరిచారు. డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ముదినేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ 31న వడాలి, పెయ్యేరు గ్రామాల్లో, అలాగే నవంబర్ 25న గురజ గ్రామంలో, ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలు, దంపతులను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడ్డారు. డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో గుడివాడ రూరల్ సిఐ వి.రవికుమార్ ఆధ్వర్యంలో ముదినేపల్లి పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని, స్థానిక సమాచారాన్ని విశ్లేషించగా, నిందితులు, వారు ఉపయోగించిన పల్సర్ ద్విచక్ర వాహనం గుర్తించి జరిగిన మూడు చైన్ స్నాచింగ్ కేసులను విచారణలో ఛేదించి, ఇద్దరు నేరస్తులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. వారి వద్ద నుంచి బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో గుంటూరు జిల్లా మంగళగిరి కొత్తపేటకు చెందిన మచ్చా వెంకటేష్, మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి కాలనీకి చెందిన పఠాన్ సలీం భాషాలను అరెస్టు చేశారు. ఈ కేసుల ఛేదనలో ఉత్తమ పనితీరు కనబర్చిన గుడివాడ రూరల్ సిఐ వి.రవికుమార్, ముదినేపల్లి ఎస్ఐ వి.ఎస్.భద్రరావు, హెచ్‌సి బి.పెద్దిరాజు, పోలీసులు బి.నాగబాబు, పి.నాగరాజు, పి.పవన్‌కుమార్, హెచ్‌జి జె.శివకోటయ్యలను అభినందించారు.

కేంద్ర విద్యుత్ సవరణ బిల్లుతో ప్రజలపై భారాలు

ప్రజాశక్తి - కలిదిండి

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో విద్యుత్ సవరణ బిల్లు 2025ను ఆమోదించుకునేందుకు ప్రతిపాదనలు తెచ్చిందని, విద్యుత్ ప్రయివేటీకరణతో ప్రజలపై మరిన్ని భారాలు మోపేందుకు కుట్ర చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లు 2025ను చట్ట రూపంలోకి తెచ్చి దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలోని విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రయివేటుపరం చేసేందుకు సిద్ధపడటం దారుణమన్నారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లుకు చట్ట రూపం వస్తే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఉండదని, దళిత, గిరిజన సామాజిక తరగతులకు, చిన్న పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు రద్దవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గృహ వినియోగదారులపై ఉన్న విద్యుత్ భారాలు మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల కోసం ఎపి ఎన్‌జిఒ కృషి

జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్

ప్రజాశక్తి - చింతలపూడి

ఉద్యోగుల కోసం, హక్కులు, ప్రయోజనాల కోసం ఎపి ఎన్‌జిఒ సంఘం కృషి చేస్తుందని, సంఘం బలోపేతానికి తాలుకా యూనిట్ కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ అన్నారు. చింతలపూడి తాలూకా యూనిట్ ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర జెఎసి నాయకులు ఆర్ఎస్.హరనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి మేరుగ ఫణికుమార్, రాష్ట్ర విమెన్ వింగ్ కో-కన్వీనర్ తోట కుసుమ కుమారి, నామినేషన్ల అనంతరం ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో చింతలపూడి యూనిట్ అధ్యక్షుడిగా సీనియర్ కామ్రేడ్ ఎండి.అబ్రార్ హుస్సేన్, కార్యదర్శిగా వి.రమేష్ సహ్యాధ్యక్షుడిగా వట్టి గంగాధర్, ట్రెజరర్గా వి.వీర్రాజు, కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారిగా జంగారెడ్డిగూడెం యూనిట్ అధ్యక్షుడు వై.నరేష్, సహాయ ఎన్నికల అధికారిగా కొయ్యలగూడెం యూనిట్ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్, పరిశీలకులుగా పోలవరం యూనిట్ అధ్యక్షుడు నార్ని మాగ్రాజు పాల్గొన్నారు.

కెరియర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - మండవల్లి

విద్యార్థుల ప్రతిభకు తగినట్లుగా విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సాధ్యమవుతుందని మానవత స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా కెరియర్ గైడెన్స్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని లోకుమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కూనపరెడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం 2024-25 విద్యా సంవత్సరంలో 6, 7, 8 ,9 తరగతుల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి.వెంకటేశ్వరరావు, మానవత సేవా సంస్థ ఛైర్మన్ గుడివాడ గణేష్, డైరెక్టర్ బొల్లంపల్లి కృష్ణారావు, ఎస్.సిద్ధార్థ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వాలి : సిపిఐ

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు కాంటూరుతో సంబంధం లేకుండా నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండలంలోని ఇప్పలగుంపు గ్రామంలో మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ నిర్వాసితులకు పూర్తి పరిహారం అందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, తదిరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలు ఫిజియోథెరపీ చేయాలి

ప్రజాశక్తి - ముసునూరు

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి తల్లిదండ్రులు ప్రతిరోజు వ్యాయామం చేయిస్తే వారు ఆరోగ్యకరంగా ఉంటారని ఫిజియోథెరపిస్టు జి.ప్రశాంతి తెలిపారు. మండల పరిధిలోని రమణక్కపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ సుభాషిణి మాట్లాడుతూ వ్యాయామం ప్రతి వ్యక్తికి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంవి.లక్ష్మీనారాయణ, జె.నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దాకారపు కృష్ణ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

సామాజిక వేత్త దాకారపు కృష్ణ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రోటరీ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్, తపస్ విద్యా సంస్థల అధినేత, మద్ది బ్యాంక్ డైరెక్టర్, కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు అయిన దాకారపు కృష్ణ పుట్టినరోజు వేడుకలు జనరంజకంగా జరిగాయి. కొన్నిరోజుల్లో ఆయన టిడిపి తీర్థం పుచ్చుకోనున్న నేపథ్యంలో ఈ వేడుకలకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది. కాపు సంక్షేమ సంఘ నేతలు టి.శ్రీనివాస్, శీలం కృష్ణంరాజు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సుమారు రూ.పది లక్షల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు దాకారపు కృష్ణ తెలిపారు. కోస్టల్ బ్యాంక్ సౌజన్యంతో రూ.ఐదు లక్షల విలువైన సహకారంతో మూగ బాలిక హారికకు ఇయర్ హెడ్స్, వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. తపస్ విద్యా సంస్థలు, మద్ది బ్యాంక్ తదితరుల సహకారంతో ట్రాఫిక్ బ్రేకర్లు అందించారు. రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థినుల పైప్ బ్యాండ్ ప్రదర్శన ఆకట్టుకుంది. వారికి నగదు సాయంతో పాటు ఫ్రిజ్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, రావూరి కృష్ణ, జెడ్‌పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి, మహంకాళి రామ్మోహన్, ఐ.రామాంజనేయులు, చెరుకూరి శ్రీధర్, బొబ్బరాజ్ పాల్, కౌన్సిలర్ వలవల తాతాజీ, పాలపర్తి శ్రీనివాస్, మహిళా నేతలు చింతా వెంకటరమణ, గంగిరెడ్ల మేఘలాదేవి, గురుజు ఉమా, పగడం సౌభాగ్యవతి, ఛాంబర్ ఛైర్మన్ వందనపు వెంకటేశ్వరరావు, కోస్టల్ బ్యాంక్ ఆర్‌ఎం ఉప్పలూరి హరిత, మేనేజర్ కె.ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు అధ్యక్షతన మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 420 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా ఎంఎలఎ చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి ఏజెన్సీ ప్రాంత నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పెన్షన్లు, గృహ నిర్మాణం, రహదారులు, మౌలిక వసతులు తదితర అంశాలపై తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు.

ఆధార్ మొబైల్ క్యాంపులు ప్రారంభం


ప్రజాశక్తి - భీమడోలు

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో డిసెంబర్ 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రెండు విడతలుగా ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా దుద్దేపూడి సచివాలయం యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు పూళ్ల హై స్కూల్ వేదికగా, 19, 20వ తేదీల్లో భీమడోలు శ్రీ వెంకటేశ్వర కాలేజీ వేదికగా, రెండో విడతలో భాగంగా ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు గుండుగొలను హైస్కూల్ వేదికగా మొబైల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. పొలసానిపల్లి గ్రామ సచివాలయం యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు భీమడోలు హై స్కూల్ వేదికగా, రెండో విడతలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు ఆగడాలలంక హై స్కూల్ వేదికగా క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

పిహెచ్‌సిలో సెమీ క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ హాజరయ్యారు. సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి ఒకరికొకరికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు ఇబ్బంది పడకుండా ఎంపిపి సత్యనారాయణ తన సొంత ఖర్చులతో 50 కుర్చీలను ఉచితంగా సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా హాస్పిటల్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణిలు శాంతి శ్రీ, స్వాతి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎంపిపి సత్యనారాయణ

పబ్లిక్‌నోటీస్

వీరవాసరం మండలం, మడుగు పోలవరం గ్రామ పరిధిలో ఉన్న రూ.సెం.నెం.120-5 అలాగే డోర్‌నెం.1-176 లో 115 చదరపు గజాలు ఇందులో ఆర్.సి.సి.డాబాయిల్లు ఆస్తి పూర్తిగా వర్ధనపు తిరుపతయ్య గారి స్వంత ఆస్తి

ఈ ఆస్తి ఆయన సహోదరుడు వర్ధనపు కుటుంబ రావు గారు చేసిన కుటుంబ వ్యవహార దస్తావేజు (ఫ్యామిలీ సెటిల్‌మెంట్) ద్వారా తిరుపతయ్య గారికి పూర్తిగా సంక్రమించబడినది. యీ దస్తావేజు డాక్యుమెంట్ **4624/2023** తేది.**23.11.2023** వీరవారం జాయింట్ సబ్ రిజిష్టార్‌కార్యాయములో నమోదు చేయబడింది.

పైకుటుంబ వ్యవహార దస్తావేజు ప్రకారం ఇతర సహోదరులు ఎవరికి ఈ ఆస్తిలో హక్కు వాటా క్లెయిమ్,ఆసక్తి లేవు.

ఎవరైనా యీ ఆస్తికి సంబంధించి అభ్యంతరం లేదాహక్కుఉందని భావిస్తే ఈనోటీసు వచ్చి నప్పటి నుండి7 రోజుల్లో సంతకదారుని సంప్రదించాలి. తరువాతవచ్చే ఎటువంటి అభ్యంతరాలు పరిగణించబడవు.

భీమవరం **ఎన్.సుధీర్,** అడ్వకేట్
ది.16.12.2025 భీమవరం

In the Court of the Senior Civil Judge at Amalapuram
O.S. 98/2015

Between:
1. V.V.Subrahmanya Sarma (died) Lr's
2. T.Bala Tripura Sundari & Others ***...Plaintiffs***

AND

Indraganti Indira @ Dasaraju & Others ***...Defendants***

D-10: విస్సాప్రగడ విశాలాక్షి, W/o. late లవకుమార్, రిటైర్డ్ ఆర్ అండ్ బి ఎంప్లాయి, డో.నెం. 65-4-17, ఎపిహెచ్‌బి కాలనీ, భీమవరం రోడ్, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

D-11: విస్సాప్రగడ శ్రీచరణ్, S/o. late లవకుమార్, రిటైర్డ్ ఆర్ అండ్ బి ఎంప్లాయి, డో.నెం. 65-4-17, ఎపిహెచ్‌బి కాలనీ, భీమవరం రోడ్, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

పై దావా గ్రంథంలో 10,11ప్రతివాదులయిన మీకు కోర్టుద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపిన మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు.కావున **ది. 30-12-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీ అభ్యంతరములను తెలియచేయవలెను. లేని యెడల మీపరోక్షంలో తీర్మానం జరుగునని తెలియచేయడమైనది.

(By Order of the Hon'ble Court)

K.L.R.PRAKASH
Advocate, Notary
Amalapuram Rajahmundry
16-12-2025 Cell: 8639631123

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

Roc.No.2422/E1/2023-24 Dated : 15.12.2025

Sl. No.	Name of the work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Dog feeding Zone, 200 Chain Machine -07	General 1 Funds	28.66	17/12/2025	31/12/2025

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit web site https: //tender.ape.procurement.gov.in.

Sd/- **Commissioner,** Tadepalligudem Municipality.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, SRIKAKULAM
E.A. 337/2025 in E.P. 266/2025

Between:
Sadunupalli Appanna ......DHR/Plaintiff
And:
Vaddi Mahesh ......JDR/Defendant

NOTICE

To,
JDR/Defendant: Vaddi Mahesh, S/o Srinivasa Rao, Cultivation and Real Estate Business, Residing at Door No.3-96, Sivalayam Street, Tirupathipuram Village, Attili Mandalam, West Godavari District - 534 134.

It is to inform that the above matter i.e., E.A.No.337/2025 in E .P. No. 266/2025 in O.S. No. 74/2017 on file of the Honourable Court of the Principal District Judge, Srikakulam posted on **29-12-2025** for your Appearance and you have to Appear on afore said date before the Honourable Court of the Principal District Judge, Srikakulam at **about 10.30 A.M.** in person or through your Counsel, otherwise the above matter will be decided against you. Hence this Notice.

PALLI RAMA RAO, B.A., B.L.
GANGU BHASKARA RAO, M.A., L.L.B.
ADVOCATES, SRIKAKULAM,
MOBILE NO: 9553222221, 8309730782.

IN THE COURT OF 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, ELURU (2nd AJFCM)
O.S.No.274/2025

Between:
Union Bank of India, Bazar Branch, Eluru rep by its Senior Manager ...Plaintiff
Vs
Kona Dhana Venkata Satyanarayana ...Defendant

నోటీసు

పై నంబరు దావాలో వాదియైన బ్యాంకు వారు మీలో ప్రతివాదియైన - కోనా ధన వెంకట సత్యనారాయణ, S/o.లేటు రాజు, Door No.20F-5-10/1, జనపరెడ్డి సింహాచలం రోడ్డు, గౌరి టెంపుల్ వద్ద, కొత్తపేట, ఏలూరు వాస్తవ్యులు సదరు బ్యాంకు వారి వద్ద చేసిన బాకీ సొమ్ము రాబట్టుకొనుటకై పై నంబరు దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో కోర్టు వారు మీకు ఎన్నిపర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ దావాలో సమన్లను మీకు పేపరు పబ్లికేషన్ ద్వారా అమలు జరుపమని ఆర్డరు వేసి యున్నారు. కావున మీరు ది.30-12-2026వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల ఈ దావా మీ పరోక్షమందు విచారింపబడును.

కర్లపాలెపు కళ్యాణి
అడ్వకేటు, ఏలూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, ఏలూరు, ప.గో.జిల్లా.
Trup. No.39/25

Between:
మండల సౌజన్య ...పిటీషనరు
మరియు
కేసనపల్లి శీతారాంబాబు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

పిటీషనర్ దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల పిటిషన్‌లో 6వ ప్రతివాది అయిన శిఖా నాగరాజు, తండ్రి లక్ష్మణరావు, కొత్తగూడెం, దూబచర్ల, నల్లజర్ల మండలం మరియు 7వ ప్రతివాది అయిన గల్లి రాజు, తండ్రి సూర్యారావు, లక్కవరం, జంగారెడ్డిగూడెం మండలం అను వారు ది.6-1-2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేనియెడల తమ పరోక్షమున పైనంబరు గల పిటిషన్ విచారణ చేయుదురు అని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహన్‌రావు,
అడ్వకేట్,
ఏలూరు శ్రీరామ్ నివాస్, అశోక్‌నగర్,
తేది.15-12-25 ఏలూరు, ఏలూరు జిల్లా.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.19/2022 in O.S.No.37/2016

బిట్వీన్ :
తిరుమాని ఏడుకొండలు ...డి.హెచ్.ఆర్/వాది
అండ్
గుత్తుల ఏడుకొండల విశ్వేశ్వరరావు ...జె.డి.ఆర్/ప్రతివాది

పై నెంబరు ఇ.పిలో డిహెచ్ఆర్ కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్ తాలూకు ఇపి షెడ్యూలులోని ఐటమ్.నెం.1 మరియు 2 ఆస్థులను వేలం వేయు నిమిత్తం పైకోర్టు వారిచే ది.02-01-2026వ సం.రం తేదీన ఉదయం 10.30 గం.లకు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పాడుకొన వలసినదిగా యావన్మందికి తెలియపర్చుడమైనది.

SCHEDULE

West Godavari District, Mogaltur Sub-Registry, Mogaltur Mandal, Mogaltur Gram panchayat area Grama Kantham.

Item No.1: R.S.No.722/1A (Near Door No.1-123/1) 121 Sq.yds bounded by: **East:** Item No.1 of 'A' Schedule belongs to G.Seethaiah, **South :** Compound wall of Bokka Samudrudu, West : Item No.1 of 'A' Schedule belongs to G.Seethaiah, North: Site of Kadali Satyanarayana.

ఐటమ్ నెం.1 డిహెచ్ఆర్ విలువ రూ.5,00,000/-
అమీనా విలువ రూ.20,00,000/-

Item No.2: Zeroyiti dry Ac.0.09 cts out of Ac.0.19 cts in R.S.No.757/16, Zeroyiti dry Ac.0.10 cs, out of Ac.0.30 cts. in R.S.No. 757/17 Total Ac.0.19 cts, or 920 sq.yds of vacant site bearing Door No.19-103 with in the following boundaries: **East :** House and site belongs to Kasani Kumar Nehru, **South:** Site belongs to Kothapalli Pothuraju, **West:** House and site belongs to pallikonda David Raju, **North :** Zilla Praja Parishad Road With all easementary rights.

పైన హద్దుల మధ్య ఐటమ్ నెం.1లోని 121 చ.గ.లు మరియు ఐటమ్ నెం.2 లోని య.0.19 ట్లు లేక 920 చ.గ.లు ఖాళీ స్థలం డోర్‌నెం.19-103 స్థలమున్నూ, యీ స్థలముకు పూర్వము నుండి రివాజుగా అమలు జరుగుచున్న మామూలు దారి మార్గపు హక్కులు వగైరా యావత్తు యీజుమెంటు హక్కులతో సహా పూర్తిగా వేలం వేయబడును.

ఐటమ్ నెం.2 డిహెచ్ఆర్ విలువ రూ.10,00,000/-
అమీనా విలువ రూ.50,00,000/-
వేలం తేదీ.02-01-2026

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

జిల్లెళ్ళ సైమస్ విజయ్ కుమార్
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది
కోర్టు వాధి, నరసాపురం. సెల్: 9290442260